మళ్లీ బాదేశారు

- మున్సిపాల్టీల్లో పెరగనున్న ఆస్తి పన్ను
- వరుసగా మూడో సారి పెరగనున్న వైనం
- పెరిగిన పన్నులు ఏప్రిల్ ఒకటి నుంచి వసూలు
- ప్రజల నుంచి వ్యతిరేకత వస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)


ప్రభుత్వం పుర పౌరులపై మరో సారి ఆర్థిక భారం మోపనుంది. ప్రభుత్వం బాదుడే బాదుడు అన్న నినాదాన్ని అమలు చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. చెత్త పన్నుకు తోడు ఆస్తి పన్ను పెంపుదలపై పట్టణవాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా వీరి మొర ఆలకించే వారే లేరు. మున్సిపాల్టీల పరిధిలోని ఆస్తి పన్ను పెంచేందుకు రంగం సిద్ధమైంది. ఆస్తి పన్ను పెరుగుదలకు హద్దు లేకుండా పోతున్నది. ప్రజల జేబును ఎన్ని విధాలుగా ఖాళీ చేయవచ్చో మున్సిపాల్టీల్లో నూతన ఆస్తి పన్ను విధానం తెలియజేస్తున్నది. ప్రస్తుతం ఉన్న పన్నును మరో 15 శాతం పెంచనున్నది. పెరిగిన ఆస్తి పన్ను ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి రానున్నది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మున్సిపాల్టీలలో ఉన్న పన్ను విధానాన్ని వైసీపీ ప్రభుత్వం మార్చేసింది. ఆస్తిమార్కెట్ విలువ(రిజిస్ట్రేషన్ విలువ) ఆధారంగా పన్నును విధిస్తున్నది. దీని ప్రకారం ఆస్తి విలువను మార్కెట్ విలువ ప్రకారం మదింపు చేసి, దాని ఆధారంగా ఆస్తి పన్ను విధిస్తున్నారు. గతంలో అద్దె విలువ, మున్సిపాల్టీలో జోన్ల వారీగా విభజించి ఆస్తి పన్ను విధించేవారు. భవన నిర్మాణ కొలతలను పన్ను విధింపులో పరిగణనలోకి తీసుకునేవారు. గతంలో భవనానికి మాత్రమే పన్ను విధించే వారు. 1997 నుంచి అమల్లో ఉన్న దీనిని వైసీపీ ప్రభుత్వం మార్చేసింది. వైసీపీ ప్రభుత్వం కొత్త విధానంలో భవనంతో పాటు, భవనం నిర్మించిన స్థలం, ఒక వేళ భవనం చుట్టూ ఖాళీ వదిలితే దానికీ పన్ను విధిస్తున్నారు. ఆస్తి విలువ ఆధారంగా విధిస్తున్న పన్ను ఏటా పెరుగుతోంది. క్యాపిటల్ వాల్యు ప్రకారం పన్ను నిర్ణయించిన సమయంలో గతంలో చెల్లిస్తున్న పన్నుకు కొత్త విధానంలో నిర్ణయించిన పన్నుకు మధ్య వ్యత్యాసాన్ని నిర్ధారిస్తారు. తేడా ఉన్న పన్ను ఏటా 15 శాతం పెరుగుతుంది. మార్కెట్ విలువకు సమానం అయ్యే వరకు పన్ను ఆ మాదిరిగా పెరుగుతూనే ఉంటోంది.

రూ.35 కోట్ల భారం

పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని పురపాలక సంఘాలు, గుంటూరు కార్పొరేషన్‌లో పుర పౌరులపై దాదాపు రూ.35 కోట్లు ఆస్తి పన్ను భారం పడనున్నది. ఆస్తి పన్ను విషయంలో ప్రభుత్వ తీరు తగ్గేదేలే అన్న రీతిన ఉన్నది. నరసరావుపేటలో పన్ను డిమాండ్ సుమారు రూ.7.47 కోట్లు. ఈ ప్రకారం 15 శాతం పన్ను పెరగడంతో మున్సిపాల్టీ ఆదాయం దాదాపు రూ.1.12 కోట్లు వరకు పెరగనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే రీతిలో మిగిలిన మున్సిపాల్టీల్లో కూడా పన్నులు అమాంతం పెంచేశారు. ఈ పెరిగిన పన్నులను ఏప్రిల్ నుంచి వసూలు చేయనున్నారు. ఆ ప్రకారమే యజమానులకు పన్నుల రశీదులు అందనున్నాయి.



16 దాటినా.. పస్తులే..



- 21,212 ఉద్యోగ కుటుంబాల్లో ఆకలి కేకలు
- దారుణంగా వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల పరిస్థితి
- జనవరి జీతం మార్చిలో వేస్తామనే సందేశాలపై ఆందోళన

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 16: గతంలో పీఆర్సీ, డీఏల కోసం ఎదురు చూసే ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పుడు జీతాల కోసం పడిగాపులు కాయాల్సి వస్తుంది. ముఖ్యమంగా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా మారింది. ఏ నెలలో కూడా ఠంచన్‌గా జీతాలు తీసుకున్న పరిస్థితి లేదు. ప్రతీ నెలా సగం రోజులు గడిస్తే కాని జీతం అందని పరిస్థితి. అసలే అంతంతమాత్రంగా ఉన్న జీతాలకు తోడు ఆలస్యంగా ఇస్తుండటంతో ఆయా కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. ఫిబ్రవరి నెలలో 16 రోజులు దాటినా జనవరి నెల జీతాలు రాకపోవడంపై ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు పెదవి విరుస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కాంట్రాక్టు విధానంలో 11897 మంది, ఔట్ సోర్సింగ్ విధానంలో 9315 మంది ఆయా శాఖల్లో పనిచేస్తున్నారు. ఈ 21,212 కుటుంబాలు కేవలం జీతాల మీదే ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రతి నెలా జీతాలు ఆలస్యం కావడంతో ఇంటి అద్దెలు, నిత్యావసర సరుకులు, పిల్లల స్కూల్ ఫీజుల కోసం అధిక వడ్డీకి అప్పులు చేస్తున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రతి నెల వేతన కష్టాలు తప్పడంలేదు. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టు ఉద్యోగులను కూడా గ్రీన్‌చానల్‌లో ఉంచి ఒకటో తేదీనే జీతాలు చెల్లించేవారు. ఇప్పుడు ఆ ఆనవాయితీ పూర్తిగా మారిపోయింది. నెల 10 తర్వాత జీతాలు పడుతున్నాయి. గత కొద్ది నెలలుగా అదికూడా గగనంగా మారింది. డ్రాయింగ్ అధికారులు సకాలంలోనే బిల్లులు పెట్టినప్పటికీ జీతాలు పెండింగ్‌లో పెడుతున్నారు. టోకెన్ నెంబర్ ఆధారంగా ఖజానా కార్యాలయాల్లో చెక్ చేస్తే నిధులు లేవని చూపిస్తుందని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ఇది ఇలా ఉంటే వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల కు జనవరి నెల జీతం మార్చి లో ఇస్తారని సందేశం అందింది.

అప్పులు పుట్టాలని ఉద్యోగుల పూజలు?

ప్రతి నెల తనకు వచ్చే వేల రూపాయల జీతం కోసం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయలు అప్పు పుట్టాలని పూజలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతీ నెల ఒకటో తేదీ నుంచి వచ్చే మంగళవారాల కోసం వేలాదిమంది ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. మంగళవారం జరిగే బాండ్ల వేలంలో అప్పు పుడితే తమకు జీతాలు వస్తాయన్న ఆశతో ఉంటామని ఉద్యోగులు చెబుతున్నారు. అయితే ప్రతి మంగళవారం ప్రభుత్వం అప్పు తెస్తున్నా తమకు జీతాలు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కుట్రలు సాగనివ్వం : ఏలూరి సాంబశివరావు

అధికార పార్టీ కుట్రలను సాగనివ్వబోమని బాపట్ల జిల్లా టీడీపీ అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మూడు రోజుల నుంచి ఏదో విధంగా సభను భగ్నం చేయాలని వైసీపీ ప్రయత్నాలను చేస్తూనే ఉందని ఆరోపించారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను సభ సాక్షిగా అధినేత చంద్రబాబు ఎండగట్టనున్నారని తెలిపారు. బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రా.. కదిలిరా సభకు అద్దంకి నియోజకవర్గంలోని టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే రవికుమార్ పిలుపునిచ్చారు.

నేడే రా కదలిరా



- ఇంకొల్లులో సభకు ఏర్పాట్లు పూర్తి
- హాజరు కానున్న టీడీపీ అధినేత చంద్రబాబు
- తారక రామ విజయభేరి ప్రాంగణంలో సర్వం సిద్ధం

ఇంకొల్లు, అద్దంకి, పర్చూరు/ బాపట్ల, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఇంకొల్లులో శనివారం రా..కదలిరా సభకు భారీ ఏర్పాట్లు చేశారు. టీడీపీ శ్రేణుల కు దిశానిర్దేశం చేయడంతో పాటు వైసీపీ దుర్మార్గ పాలనను అంతమొందించాల్సిన ఆవశ్యకతను ప్రజలకు టీడీపీ అధినేత ఈ సభ ద్వారా వివరించనున్నారు. పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు పావులూరు రోడ్డులో మధ్యాహ్నం 3 గంటలకు రా కదలిరా సభ జరగనుంది. తారకరామ విజయభేరికి దాదాపు 25 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. కనిగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, కొండపి ఎమ్మెల్యే స్వామి తదితర నేతలతో కలిసి సభా ప్రాంగణంలో పనులను శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యవేక్షించారు. సభ విజయవంతానికి టీడీపీ, జనసేన నేతలు నియోజక వర్గాల వారీగా సంయుక్తంగా సమావేశాలు నిర్వహించి కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో సభకు తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు రెట్టించిన ఉత్సాహంతో టీడీపీ, జనసేన కార్యకర్తలు కదలివెళ్లడానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. భారీ ఎత్తున స్టేజి నిర్మాణంతో పాటు ప్రాంగణంలో భోజనం, మంచినీరు, వాహన పార్కింగ్‌కు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సభకు నాలుగు మూలల వాహనాల పార్కింగ్‌కు స్థలాలు కేటాయించారు. పర్చూరు నియోజకవర్గం మొత్తం పసుపు తోరణాల తో కళకళ లాడుతోంది. పావులూరుకు వెళ్లే రహదారి ఇరు వైపులా చంద్రబాబుకు స్వాగతం పలికే ఫ్లెక్సీలతో ముస్తాబు చేశారు. శనివారం ఉదయం నుంచే సభా ప్రాంగణం వద్ద కళాకారులు ఆటపాటలతో అలరించ నున్నారు. గ్రామాల వారీగా రవాణా కోసం కావాల్సిన సౌకర్యాల విషయంలో నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు లక్షన్నర మంది పైనే సభకు హాజరు కావచ్చని టీడీపీ నేతలు అంచనా వేస్తున్నారు. బాపట్ల జిల్లా నేతలతో పాటు ఉమ్మడి ప్రకాశం నేతలు కూడా సభకు హాజరుకానున్నారు.



సిద్ధమవుతున్న సభా వేదిక

అనంతకు.. ఆర్టీసీ క్యూ

వైసీపీ సిద్ధం సభకు 292 బస్సులు

- డిపోల్లోని సగం బస్సుల కేటాయింపు
- ప్రయాణికులకు మూడు రోజులు తిప్పలే
- ప్రైవేటు వాహనాల బాట పట్టక తప్పని పరిస్థితి



గుంటూరు, ఫిబ్రవరి 16: వైసీపీ సేవలో ఆర్టీసీ తరిస్తోంది. వైసీపీ సభ అంటే ఆర్టీసీ అధికారులు ఎక్కడలేని ఉత్సాహంగా బస్సులను కేటాయిస్తున్నారు. సాధారణంగా సభ జరిగే ప్రాంతంలో లేదంటే ఆ సమీపంలోని డిపోల నుంచి బస్సులను కేటాయిస్తుంటారు. కానీ కొంతకాలంగా ఎక్కడ సభ జరిగినా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిపోల నుంచి ప్రత్యేకం గా బస్సులను తరలిస్తున్నారు. ఆయా సందర్భాల్లో డిపోల్లో బస్సులు లేక రోజువారీ ప్రయాణాలకు సామాన్యులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా ఆర్టీసీ అధికారులు పట్టించు కోవడం లేదు. ప్రయాణికుల నుంచి నిరసనలు, విపక్షాల నుంచి విమ ర్శలు ఎదురైనా ఆర్టీసీ యాజ మాన్యం అధికార వైసీపీ సేవలో తరిస్తోంది. అడిగిం దే తడవుగా బస్సులను సమకూరుస్తూ ప్ర యాణికులను గాలికివదిలేస్తోంది. తద్వారా ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరాలంటేనే ముప్పు తిప్పలు పడాల్సి వస్తున్నా అటు అధికారులు, ఇటు వైసీపీ నాయకులకు పట్టడంలేదు. గురువారం గుంటూరు జిల్లా ఫిరంగి పురంలో వలంటీర్లకు వందనం పేరిట ముఖ్యమంత్రి సభకు ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా ఉన్న బస్సులను ఆర్టీసీ అధికారులు కేటాయించారు. ఈ కారణంగా గురువారం అంతా కూడా ఆయా డిపోల పరిధిలో సర్వీసులు లేక ప్రయా ణాలకు సామాన్యులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. ఇంతలోనే అనంతపురంలో ఆదివారం జరిగే వైసీపీ సిద్ధం సభకు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని డిపోల నుంచి సగం సర్వీసులను కేటాయించారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ డిపోల నుంచి 292 బస్సులను సిద్ధం చేస్తున్నారు. గుంటూరు జిల్లాలోని ఐదు డిపోల నుంచి 100, పల్నాడు జిల్లాలోని ఆరు డిపోల నుంచి 129, బాపట్ల జిల్లాలోని నాలుగు డిపోల నుంచి మరో 63 సర్వీసులను అనంతపురానికి పంపాలను ఆయా డిపోలకుఆదేశాలు జారీ అయ్యాయి. అనంత సభకు తరలించే బస్సులు పూర్తి కండీషన్‌లో ఉండాలని, ఎటువంటి లోపాలు లేకుండా ముందుగానే చూసుకోవాలని ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. సభ 18న అయినప్పటికీ 17న ఉదయం నుంచే బస్సులు అనంతపురానికి తరలించాలని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. అసలే అరకొరగా సర్వీసులో ఉన్న కండీషన్ బస్సులను సిద్ధం సభకు తరలించడంతో మిగిలిన డొక్కు సర్వీసులను ప్రయాణికులకు వినియోగిస్తున్నారన్న విమర్శలున్నాయి. శనివారం నుంచే సిద్ధం సభకు ఆర్టీసీ సర్వీసులు మొత్తం 292 సర్వీసులు తరలించనున్నట్లు ఆర్టీసీ వర్గాలు తెలిపాయి. తిరిగి సోమవారం రాత్రికి బస్సులు డిపోలకు చేరుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ పరిస్థి తుల్లో శనివారం ఉదయం బయల్దేరే బస్సులు తిరిగి సోమవారం డిపోలకు చేరే అవకాశం ఉంది. ఈ క్రమంలో శనివారం నుంచి సోమవారం వరకు ఆయా డిపోల పరిధిలో బస్సులు అందుబాటులో ఉండవు. అంటే ఈ మూడు రోజులు ప్రయాణాలకు సామాన్యులు ప్రత్యామ్నాయాలు చూసుకోవాల్సిందే. శని, ఆది, సోమవారం మూడు రోజుల పాటు ఆర్టీసీ ప్రయాణికులకు ప్రయాణ భారం తప్పని పరిస్థితి నెలకొన్నది. ప్రైవేటు వాహనాల బాట పట్టాల్సిన పరిస్థితి నెలకొన్నది.



మూడుకు చేరిన మృతులు

- గుంటూరులో విజృంభిస్తున్న డయేరియా
- తాజాగా రైలుపేటకు చెందిన యువకుడి మృతి
- పలు కాలనీలకు వ్యాప్తితో నగరవాసుల్లో ఆందోళన
- ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులు



మృతుడు మహమ్మద్ ఇక్బాల్

గుంటూరు(కార్పొరేషన్), జనవరి 16: డయేరియా కాదు.. ఇతర అనారోగ్య కారణాలతో మృతి చెందుతున్నారు.. నగరంలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉంది.. అని అటు అధికారులు.. ఇటు ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటిస్తున్నారు. అయితే రోజులు గడుస్తున్నాయే కాని డయేరియా అదుపులోకి రావడంలేదు. కొత్తగా కేసులతో పాటు పలు కాలనీలకు విస్తరిస్తోంది. తాగునీరు కలుషితమై వాంతులు, విరేచనాలతో ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా తాజాగా గురువారం రాత్రి మరొకరు మృతి చెందారు. దీంతో నగరంలో డయేరియా కారణంగా మృతులు మూడుకు చేరాయి. అనేక ప్రాంతాలకు డయేరియా విస్తరించింది. దీనినిబట్టి డయేరియా రోజురోజుకి విజృంభిస్తుందని అర్థమవుతోంది. గుంటూరు రైలుపేటకు చెందిన మహమ్మద్ ఇక్బాల్(35) అనే వ్యక్తి మృతి చెందాడు. సంగడిగుంటకు చెందిన ఓబులు, శారదాకాలనీకి చెందిన పద్మావతి ఇప్పటికే మృతి చెందగా మహమ్మద్ ఇక్బాల్‌తో మృతుల సంఖ్య మూడుకు చేరింది. డయేరియా సోకిన వారిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తాడేపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శారదాకాలనీ, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, లాంచెస్టర్‌రోడ్డు, సంగడిగుంట, రైలుపేట, ఐపీడీకాలనీ, ఆనందపేట, బారా ఇమామ్‌పంజా, శ్రీనగర్ తదితర పలు కాలనీలకు డయేరియా వ్యాప్తి చెందింది. ఆయా కాలనీల్లో వాంతులు, విరేచనాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు స్థానికంగా ఉన్న ఆర్ఎంపీల వద్ద చికిత్స పొందు తూ తాత్కాలికంగా ఉపశమనం పొందుతు న్నారు. మరింతగా ఇబ్బందిగా ఉంటేనే గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి లేదంటే ఆరోగ్య శిబిరాల వద్దకు వస్తున్నారు. ఆయా కాలనీల్లో పలువురు వాంతులు, విరేచనాలతో మంచం పట్టారు. కలుషిత నీటి వల్ల డయేరియా ప్రబలుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ కాలనీలో డయేరియా ప్రబలి ఎవరిని బలి తీసుకుంటుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నగరంలో ఇప్పటికే ప్రైవేట్ హాస్పిటల్లో, స్థానికంగా ఉండే ఆర్ఎంపీలు వద్ద అనేక మంది చికిత్స పొందుతున్నారు.

నలుగురి పరిస్థితి విషమం

డయేరియా సోకిన వారిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వీరిని మెరుగైన వైద్యం కోసం తాడేపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రిలోకి చేర్పించినట్లు తెలిసింది మరికొన్ని రోజులు గడిస్తేగాని వీరి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడదని వైద్యులు తెలిపారు. నగరంలో రోజురోజుకి డయేరియా కేసులు ఎక్కువ అవుతున్నాయి. అయితే అధికారులు మాత్రం డయేరియా కేసులను బయటకు తెలియనీయకుండా జాగ్రత్త పడుతున్నారు. జీజీహెచ్‌కి శుక్రవారం పెద్ద సంఖ్యలో రోగులు వాంతులు, విరేచనాలతో వచ్చారు. అయితే అధికారులు మాత్రం ఆ సంఖ్యను వెల్లడించకుండా వేరే కారణాల వల్ల వారు వచ్చారని చెప్తున్నారు. ఇక ఆయా కాలనీల్లో కలుషిత తాగునీరు, డ్రెయిన్లలో పైపులైన్ల కారణంగా ప్రబలిన డయేరియా అదుపునకు అధికారులు చేపడుతున్న చర్యలు కంటి తుడుపు మాత్రం గానే ఉన్నాయన్న విమర్శలున్నాయి. వాస్తవాలు వెలుగులోకి రాకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు. దీంతో నగరంలో నివురుకప్పిన నిప్పులా డయేరియా ప్రబలుతోంది.



ఇంటింటా నీటి శాంపిల్స్ పరిశీలిస్తున్న సిబ్బంది



ఇంకా మురుగు నీటిలోనే ప్రధాన పైపులైన్లు

అధికారుల నిర్లక్ష్యం వల్లే : రేట్ పెయిర్స్ అసోసియేషన్

నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే నగరంలో డయేరియా ప్రబలుతుందని ది రేట్ ప్లేయర్స్ అసోసియేషన్ నాయకులు పరంధామయ్య ఆరోపించారు. గతంలో తాము ఎన్నోసార్లు తాగునీరు కలుషితంపై ఇంజనీరింగ్ అధికారులకు మొరపెట్టుకున్నామని, అయినా కూడా మా గోడు వినలేదన్నారు. తామే స్వయంగా అనేక ఎల్ఎస్ఆర్‌లను శుభ్రపరిచామని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారుల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం వల్లే డయేరియా పెరగడానికి ప్రధాన కారణమన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర నాయకులు సాంబశివారెడ్డి తదితరులు

పెదకూరపాడు సీటు కొమ్మాలపాటికే కేటాయించాలి

పెదకూరపాడు, ఫిబ్రవరి 16: పెదకూరపాడు టీడీపీ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కే ఇవ్వాలని టీడీపీ రాష్ట్ర నాయకులు, సీనియర్ నేతలు ముక్తకంఠంతో తీర్మానించారు. గుంటూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం టీడీపీకి చెందిన నియోజకవర్గ ముఖ్యనేతలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి గుంటూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, జిల్లా నేతలు పఠాన్ నూర్జహాన్, సీనియర్ నేత, మాజీ ఏపీపీ సరిపూడి నాగేశ్వరరావు, జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వరప్రసాదు, సంగం డెయిరీ మాజీ డైరెక్టర్ వలివేటి ధర్మారావు, సంగం డెయిరీ మాజీ చైర్మన్ కిలారి రాజన్‌బాబులతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల టీడీపీ అధ్యక్షులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కష్టపడిన వ్యక్తి కొమ్మాలపాటి అని అన్నారు. నిత్యం కార్యకర్తలకు అండదండగా ఉంటున్న కొమ్మాలపాటిని కాదంటూ సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టీడీపీ అధినాయకులు పెదకూరపాడు సీటుపై పునరాలోచన చేసి కొమ్మాలపాటికే ఇవ్వాలని తీర్మానం చేశారు. శ్రీధర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని చంద్రబాబు నాయుడుకు గిఫ్ట్‌గా ఇస్తామన్నారు. వరుసకు మామ అల్లుళ్ళయిన వారికి టీడీపీ టిక్కెట్ ఇచ్చే ప్రయత్నం చేయటం సరైన పద్ధతి కాదన్నారు. అవసరమైతే శ్రీధర్ కోసం ప్రాణ త్యాగాలు చేస్తామని ప్రకటించారు.

నిరుద్యోగులను నిలువునా ముంచారు

మెగా డీఎస్సీ కోరుతూ అంబటి కార్యాలయం వద్ద ఆందోళన ● యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తల దాడి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16: నిరుద్యోగులను వైసీపీ ప్రభుత్వం నట్టేట ముంచిందని, దగా డీఎస్సీ కాదని, మెగా డీఎస్సీ కావాలని కోరుతూ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శుక్రవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని మంత్రి అంబటి రాంబాబు కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ డౌన్ డౌన్, మంత్రి అంబటి డౌన్ డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. 25వేల పోస్టులతో మెగా డీఎస్సీని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలో మంత్రి అంబటి కార్యాలయంలో ఉండటంతో లోపలికి యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు వెళ్ళకుండా పోలీసులు అడ్డుకున్నారు. వైసీపీ కార్యకర్తలు కూడా పోలీసులకు మద్దతుగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను తోసివేసి కొంతమంది వైసీపీ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను కాళ్ళతో తన్నుతూ అనుచితంగా ప్రవర్తించారు. యూత్ కాంగ్రెస్ నేతలను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. వైసీపీ కార్యాలయం వద్ద పట్టణ సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. డౌన్ డౌన్ షర్మిల, డౌన్ డౌన్ కాంగ్రెస్ అంటూ వైసీపీ కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వైసీపీ కార్యకర్తల దాడిలో యూత్ కాంగ్రెస్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఘంటా గోపీ గాయ పడటంతో పోలీసులు చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్కరాజు రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె పవన్ తేజ, ప్రధాన కార్యదర్శి ఎస్ సుశీల్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పీ సందీప్, ఈశ్వర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్కరాజు రామారావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి నిరుద్యోగ యువత గుణపాఠం చెప్పటం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నేతలు చుక్కా చంద్రపాల్, దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, పలువురు యూత్ కాంగ్రెస్ నేతలు ఉన్నారు.



మంత్రి అంబటి కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ ఆందోళన

కోర్టు ఆదేశాలతో ఇసుక దందా గుట్టు రట్టు : కన్నా

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16: రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలపై నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయటాన్ని బట్టి రాష్ట్రంలో ఇసుక అక్రమ దందా జరుగుతుంది నిజమేనని స్పష్టమవుతోందని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇసుక పాలసీ, ధరల నిర్ణయం గురించి హైకోర్టు నివేదిక కోరిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇసుక పాలసీ సీఎం తమ్ముడికి, పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి మేనల్లుడికి లబ్ధి చేకూర్చేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. పర్యావరణానికి ముప్పు కలిగించేలా పెద్ద పెద్ద యంత్రాలతో ఇసుక ర్యాంపుల్లో ఇసుక తవ్వారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ అక్రమాలకు పాల్పడిందని, సమస్యలు వచ్చినప్పుడు అధికారులను బలి చేస్తున్నారన్నారు. సీఎం జగన్ అక్రమాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మూడు వారాల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు కోరిందని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారంలోపే వివరణ ఇచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని సూచించారు. ఇసుక అక్రమాలను వెలికి తీస్తున్న అమరావతి విలేకరిపై వైసీపీ నేతలు దాడి చేయటాన్ని ఆయన ఖండించారు. దాడి చేసిన వారిపై చట్టపరంగా కేసు నమోదు చేసి విలేకరికి రక్షణ కల్పించాలని కన్నా డిమాండ్ చేశారు.

'రాజధాని ఫైల్స్'తో జగన్ వెన్నులో వణుకు..

రాజధాని ఫైల్స్ సినిమాతో సీఎం జగన్ వెన్నులో వణుకు మొదలైందని టీడీపీ సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల బతుకు చిత్రంపై తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్ ప్రభుత్వం దిగజారిదన్నారు. సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్‌కు వచ్చిన నష్టం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో వైసీపీ నేతలు కోర్టుకు ఆశ్రయించారన్నారు. 34 వేల మంది రైతుల త్యాగాలకు వాస్తవ రూపంగా రాజధాని ఫైల్స్ సినిమా నిలిచిందన్నారు. ఈ ఐదేళ్లలో దోచుకోవటం దాచుకోవటం తప్ప జగన్‌రెడ్డి చేసిదేమిలేదన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని నిలబెట్టిన ఘనత జగన్‌కే దక్కుతున్నారు.

పార్టీ సమన్వయకర్తే అధికారులకు బాస్!

● పార్టీ కార్యాలయానికి వెళ్లి మరీ చెక్కులు పంపిణీ చేయించిన అధికారులు

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 16: వైసీపీ సమన్వయకర్తనే అధికారులు ఎమ్మెల్యేగా బావిస్తున్నారు. సమన్వయకర్తకే సలాం అంటూ రెడ్‌కార్పెట్ పరుస్తున్నారు. ఏకంగా పార్టీ కార్యాలయానికే తరలి వెలుతున్నారు. ఇటీవల పోలీస్ డిపార్ట్‌మెంట్ వైసీపీ కార్యాలయానికి వెళ్లి ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్‌ను కలిసి వచ్చిన విషయంపై ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి రామాంజనేయులు ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. అయినప్పటికీ ఏ మాత్రం బెదురు లేకుండా ప్రత్తిపాడు ఆర్ఐ, వీఆర్వోలు వైసీపీకి చెందిన బలసాని కిరణ్ కుమార్ పార్టీ కార్యాలయానికి వెళ్లి మరీ ఆయన చేత ప్రమాద బాధిత కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేయించారు. ప్రత్తిపాడు తహసీల్దార్ ఆదేశాలతోనే వారు అక్కడికి వెళ్లినట్టు తెలుస్తోంది.

రాజ్యాంగ విరుద్ధం

ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అధికారులు రాజకీయ పార్టీ కార్యాలయాలకు వెళ్లడం రాజ్యాంగ విరుద్ధమని ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఐఏఎస్ అధికారి బి.రామాంజనేయులు అన్నారు. ప్రత్తిపాడు వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కు చెందిన పార్టీ కార్యాలయానికి అధికారులు వెళ్లడాన్ని ఆయన తప్పు బట్టారు. ఇప్పటికే ఎన్నికల కమీషన్‌తో ఈ విషయాలలో పోరాటం చేస్తున్నామన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న బలసాని, అధికారులు

మంగళగిరిలో గజదొంగ, చిల్లర దొంగ కలిసి దోపిడీ : పంచుమర్తి

మంగళగిరి, ఫిబ్రవరి 16: మంగళగిరిని దోపిడీ కేంద్రంగా మార్చేందుకు ఏ2 విజయసాయిరెడ్డి మరో చిల్లర దొంగ చిరంజీవిని వెంటేసుకుని దోపిడీకి పాల్పడుతున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆరోపించారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. చిల్లర రాజకీయాలు చేసే గంజి చిరంజీవిని, ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే కాండ్రు కమలను ప్రజలు ఆదరించే పరిస్థితి ఎంతమాత్రం లేదన్నారు. విశాఖను రాజధాని అంటూ అక్కడ వేలాది ఎకరాల భూముల్ని గజదొంగ జగన్‌రెడ్డి, ముసలి దొంగ విజయసాయిరెడ్డి కొల్లగొట్టారని.. ఇప్పుడు మంగళగిరిలోని దేవాదాయ భూములు, పేదల భూములపై కన్నేశారని ఆరోపించారు.

గుండిమెడ, పెదకొండూరులో ఇసుకను అక్రమంగా బొక్కేస్తున్నారని మండిపడ్డారు. తాజాగా మరో నారీశిరోమణి మంగళగిరి టిక్కెట్ తనదేనంటూ హడావిడి చేయడం విడ్డూరంగా వుందన్నారు. పదవిలో వున్నప్పుడు తప్ప నియోజకవర్గ ప్రజల సమస్యలు, కనీసం తన వీధిలోని ప్రజల సమస్యలను ఆమె ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. పదవి పైసలు ముడితే తప్ప ప్రజల్లోకి రాని ఆమె లోకల్, నాన్‌లోకల్ అంటూ మాట్లాడడం హాస్యాస్పదంగా వుందన్నారు.

మంగళగిరిలో చేనేత కార్మిక సంఘం కార్యాలయాన్ని కూల్చినప్పుడు, ధర్మవరం చేనేతలను విజయవాడలో అర్ధనగ్నంగా కూర్చోపెట్టి దాడి చేసినప్పుడు, చేనేత వ్యక్తి నందం సుబ్బయ్యను వైసీపీ మూకలు రాళ్లతో కొట్టి చంపినప్పుడు వీరంతా ఎక్కడున్నారని ప్రశ్నించారు. అధికార పార్టీ దాహానికి 19 మంది చేనేతలు బలైతే ఒక్క కుటుంబాన్ని అయినా కమల కానీ, చిరంజీవి కానీ పరామర్శించారా అని నిలదీశారు. ఓడిపోయే సీటిచ్చి బీసీలను ఏదో ఉద్ధరిస్తున్నట్టు జగన్‌రెడ్డి బీసీలను అవమానించాడని మండిపడ్డారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా రాబోయే ఎన్నికల్లో నారా లోకేశ్ మంగళగిరి నుంచి భారీ మెజార్టీతో గెలుపొందబోతున్నారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, ఊట్ల దుర్గామల్లేశ్వరీ, కాటాబత్తుని నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఆదేశాలున్నా.. బేఖాతరు

● వైకుంఠపురం మల్లాదిలో యథేచ్ఛగా ఇసుక అక్రమ క్వారీయింగ్
● హైకోర్టు ఆదేశించిన స్పందించని అధికార యత్రాంగం

అమరావతి, ఫిబ్రవరి 16: రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక అక్రమ క్వారీయింగ్, రవాణాను గుర్తించి తక్షణం నిలుపుదల చేయాలని కోర్టు ఆదేశిస్తుంటే అధికార యంత్రాంగం మాత్రం ఎక్కడా ఇసుక అక్రమ క్వారీయింగ్ జరగడం లేదన్నట్లు నటిస్తున్నారు. దీంతో ఇసుక అక్రమార్కులు రాత్రి పగలు అనే తేడా లేకుండా యథేచ్ఛగా నదీ గర్భంలో భారీ ఎక్స్‌వేటర్లు, డెడ్జర్లతో ఇసుక తవ్వకాలు జరిపి అనధికారికంగా అమ్మకాలు జరుపుతున్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ మల్లాది, కోనూరు ఇసుక రీచ్‌లను సందర్శించి మైనింగ్ అధికారుల సమాచారం మేరకు అక్రమ క్వారీయింగ్ జరగడం లేదని, అలా జరిగితే మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కోనూరులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పొల్యూషన్‌కు సంబంధించి రెండు పర్మిషన్‌లు రావాల్సి ఉందని అప్పటివరకు ఇసుక రీచ్‌లలో తవ్వకాలు జరపకూడదని చెప్పారు. కలెక్టర్ రీచ్‌లు సందర్శిస్తున్నారనే ముందస్తు సమాచారంతో వైకుంఠపురం, మల్లాది, కోనూరు రీచ్‌లలో ఇసుక క్వారీయింగ్ నిలుపుదల చేసి ఎక్స్‌వేటర్‌లను పక్కకు తరలించి దాచిపెట్టారు. కలెక్టర్ వచ్చి వెళ్లిన 15గంటల్లో ఇసుక అక్రమార్కులు యథాస్థితిని కొనసాగించి ఇసుకను క్వారీయింగ్ చేసి తరలిస్తూనే ఉన్నారు. ఈ విషయమై బుధవారం కవర్ చేసేందుకు వెళ్లిన ఓ విలేకరిపై మల్లాది రీచ్‌లో దాడిచేయడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి నామమాత్రం కేసు నమోదుచేసి పోలీసులు చేతులు దులుపుకొన్నారు. ఈ వార్త రాష్ట్రవ్యాప్తంగా సంచలనం అయినప్పటికీ ఇసుక అక్రమ రవాణా ఆగలేదు. బుధవారం హైకోర్టు ఇసుక అక్రమ క్వారీయింగ్‌ను జిల్లా కలెక్టర్లు, మైనింగ్ అధికారులు నిలుపుదల చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినప్పటికీ ఇసుకరీచ్‌లవైపు ఏ అధికారి కన్నెత్తి చూడలేదు. శుక్రవారం కూడా వైకుంఠపురం, మల్లాది రీచ్‌లలో ఇసుక క్వారీయింగ్ జరిగి వందలసంఖ్యలో వాహనాల్లో ఓవర్ లోడుతో ఇసుక బయటకు తరలిపోతోంది. ఏమి జరిగినా దిగువస్థాయి అధికారులను బాధ్యులను చేయవచ్చులే అన్న ధీమాతో జిల్లా యంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది.

రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టిన సీఎం

● 1522వ రోజుకు చేరిన రైతుల ఆందోళనలు

తుళ్లూరు, ఫిబ్రవరి 16: అమ్మలాంటి అమరావతిని నిర్వీర్యం చేసి, మూడు రాజధానుల ప్రతిపాదనను పెట్టి సీఎం జగన్‌రెడ్డి రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టారని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగంచేసిన రైతులు అన్నారు. మూడు రాజధానులు వద్దు, బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు శుక్రవారం నాటికి 1522వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి పలువురు రైతులు మాట్లాడుతూ ఒక రాష్ట్ర రాజధానిని ఆ ప్రభుత్వమే నిర్వీర్యం చేయటమనేది ప్రపంచ చరిత్రలోనే ప్రప్రథమం అన్నారు. రాజ్యాంగంలో లేని మూడు రాజధానుల ప్రతిపాదన సీఎం జగన్‌రెడ్డి పెట్టటం అధికార అహంకారమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఏకైక రాజధానిగా ప్రకటించి అమరావతి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. రైతు కూలీలు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే అమరావతి జీవన భృతి పింఛన్‌ను ఐదు వేలు ఇస్తామని చెప్పి ఐదేళ్ల కాలం వెళ్లబుచారన్నారు. ఎన్నికలు నెల ఉండగా పేదల పింఛన్ఐదు వేలు పెంచుతామని సీఎం జగన్‌రెడ్డి చెప్పటం ఎన్నికల స్టంటేనన్నారు. రాజధాని నిర్మాణ పనులు నిలిపివేసి ఉపాధి లేకుండా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.



బిల్డ్ అమరావతి అంటూ తుళ్ళూరు రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు, రైతులు



నారాలోకేశ్‌ను కలిసిన సిమ్స్ డైరెక్టర్ భరత్‌రెడ్డి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను 'సిమ్స్' విద్యాసంస్థల డైరెక్టర్ బీమనాథం భరత్‌రెడ్డి గురువారం కలిశారు. యువనేత చేపట్టిన శంఖారావం యాత్ర విజయనగరం చేరుకున్న సందర్భంగా బొబ్బిలి మాజీ శాసన సభ్యుడు బేబీనాయనతోపాటు ఆయన లోకేశ్‌ను కలిసి శంఖారావానికి మద్దతు తెలిపారు.

కౌన్సిలర్ మదార్‌సాహెబ్ వైసీపీకి రాజీనామా

మాచర్ల రూరల్, ఫిబ్రవరి 16: వైసీపీలో సామాజిక న్యాయం లేదు.. కులాల మధ్య చిచ్చుపెడుతున్నారు.. అందుకే వైసీపీకి రాజీనామా చేస్తున్నానని మాచర్ల 27వ వార్డు కౌన్సిలర్ మదార్‌సాహెబ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ విధానాలు నచ్చక రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. తనతోపాటు తన సామాజిక వర్గానికి చెందిన వారు అధిక సంఖ్యలో పార్టీని వీడనున్నామన్నారు. శనివారం మాచర్ల పట్టణంలో జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో తన సామాజిక వర్గ వైసీపీ నేతలతో కలిసి టీడీపీలో చేరనున్నారు.

వైసీపీ హత్యా రాజకీయాలు మానుకోవాలి: ప్రత్తిపాటి

చిలకలూరిపేట అర్బన్, ఫిబ్రవరి 16: అధికార వైసీపీ హత్యా రాజకీయాలకు తక్షణం అడ్డుకట్ట వేయాలని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. మరీ ముఖ్యంగా పల్నాడు జిల్లాలో విపక్షాలకు చెందిన నాయకులను, కార్యకర్తలను వెంటాడి దాడులు, హత్యలు చేస్తున్న రక్తచరిత్రకు వైసీపీ వెంటనే ఫుల్‌స్టాప్ పెట్టాలన్నారు. గురువారం రాత్రి దుర్గిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై వైసీపీ నాయకుల దాడి అత్యంత హేయమైన చర్యగా ఆయన ఖండించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్షాల్లో భయోత్పాతం సృష్టించటమే లక్ష్యంగా ఇలాంటి చర్యలకు పల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇచ్చి పల్నాడు ప్రశాంత ప్రాంతంగా తీర్చిదిద్దితే వైసీపీ గడిచిన ఐదు సంవత్సరాల్లో తమ స్వార్థ రాజకీయాల కోసం మళ్లీ కక్షలు, కార్పణ్యాలు రేపి వాతావరణాన్ని కలుషితం చేస్తుందన్నారు. వారికి కొమ్ము కాసే అధికారులంతా మరో రెండు నెలల్లో ప్రభుత్వం మారితే తమ పరిస్థితి ఏంటో ఒక్కసారి ఆలోచించు కోవాలని ప్రత్తిపాటి హెచ్చరించారు. ముఖ్యంగా పోలీసులు, వైసీపీ పెద్దలు చెప్పినట్లల్లా ఆడటం కాకుండా ప్రజల ధన, మాన, ప్రాణానాలు కాపాడే విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు.

రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్‌లో వణుకు

● మాజీ ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 16: రాజధాని ఫైల్స్ సినిమాతో సీఎం జగన్ వెన్నులో వణుకు పుడుతోందని గురజాల మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క సినిమా చూసి ముఖ్యమంత్రి భయపడటం ఇదే తొలిసారి అని, రైతుల బతుకుచిత్రంపై తీసిన సినిమాను అడ్డుకునే నీచస్థితికి జగన్ ప్రభుత్వం దిగజారిందన్నారు. ఈ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందన్న నెపంతో వైసీపీ నేతలు కోర్టుకు వెళ్లారన్నారు. ప్రాంతాల పేరుతో ప్రజలను విడగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న జగన్‌ను రాష్ట్ర ప్రజలు ఇంటికి పంపేందుకు సంసిద్ధంగా వున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆనాడు అమరావతికి మద్దతు తెలిపిన జగన్ అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో మాటమార్చి మడమ తిప్పని నేతగా గుర్తింపు పొందాడన్నారు. నిన్నటి దాకా మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ నేడు అమరావతి ఉమ్మడి రాజధాని అంటూ కొత్తపల్లవి అందుకుందన్నారు. పక్క రాష్ట్రాల దగ్గర రాజధాని కావాలని అడుక్కునే దీనస్థితికి ఏపీని దిగజార్చారన్నారు. ఐదేళ్లలో దోచుకోవడం... దాచుకోవడం తప్ప జగన్ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమీలేదని, రాజధానిలేని రాష్ట్రంగా నిలిపిన ఘనత జగన్‌దేనని యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు.

రావాల్సిన బకాయిలే అడుగుతున్నాం : ఏపీ జేఏసీ

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి16: మీరిచ్చిన హామీలు అడగడం లేదని... కేవలం ఐదేళ్ళ నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన రూ.23,500 కోట్ల బకాయిలు మాత్రమే అడుగుతున్నామని ఏపీ జేఏసీ అధ్యక్షులడు ఘంటసాల శ్రీనివాసరావు అన్నారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా శుక్ర వారం జెడ్పీ ప్రాంగణంలో ఉద్యోగులు భోజనం విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో పాల్గొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం నిరంకుశ వైఖరి విడనాడి తక్షణం ఉద్యోగులకు రావలసిన బకాయిలను చెల్లించాలని తెలిపారు. జిల్లా కన్వీనర్ శెట్టిపల్లి సతీష్‌కుమార్ మాట్లాడుతూ సీపీఎస్, జీపీఎస్ రద్దుచేసి ఉద్యోగులు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. నిరసనల్లో భాగంగా శనివారం జరిగే తాలుకా స్థాయి ర్యాలీ, ధర్నాలో ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిరసనల్లో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్, మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, పీఆర్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు పూర్ణచంద్రారెడ్డి, బండి శ్రీనివాసరావు, మోహన్‌రావు పెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రభుదాస్, ఉపాధ్యాయ సంఘ నేతలు బసవలింగారావు, వేలంగిణి రాజు, మహిళా విభాగం జిల్లా చైర్మన్ రాధా రాణి తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.42 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	138, 147,158
చికెన్ విత్ స్కిన్	264.00
చికెన్ స్కిన్ లెస్	274.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

బీఈడీ పరీక్షల పేరిట కోట్ల రూపాయల వసూళ్లు



డాక్టర్ శేషయ్య

గుంటూరు, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): బీఈడీ పరీక్షలను వ్యాపారంగా మార్చి కోట్ల రూపాయలను వసూలు చేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ సీనియర్ బీసీ నాయకుడు డాక్టర్ నిమ్మల శేషయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. గుజ్జనగుండ్ల లోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొందరు వైసీపీ నేతల అండతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఒక అధికారి బీఈడీ ప్రయోగ పరీక్షలు నిర్వహించకుండానే పాస్ చేయిస్తూ కోట్లాది రూపాయలను వసూలు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. 2022- 24 బీఈడీ ప్రయోగ పరీక్షలను నిర్వహించకుండానే, ఒక్కొక్క కళాశాల నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేస్తూ 173 కళాశాలల్లో 95 శాతం కళాశాలల నుంచి మూడు కోట్ల రూపాయల విద్యా వ్యాపారం చేసి పరీక్షలు లేకుండానే పాస్ చేసి 5 రాష్ట్రాల్లో ఏపీ పరువు తీస్తున్నారన్నారు. పేజ్ మార్చితే రూ. 30 వేలు, ఎగ్జామినర్ల కోసం రూ.10 వేలు ఇలా యూనివర్సిటీ క్యాంపస్‌లో విచ్చలవిడిగా ఒక అధికారి అక్రమ వసూళ్లకు తెర లేపాడన్నారు. వైసీపీలోని ఒక కీలక నేత అండతో వర్సిటీలో గత మూడు విద్యా సంవత్సరాలుగా కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విచారణ జరిపించాలని శేషయ్య డిమాండ్ చేశారు.

అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం

● నగర మేయర్ మనోహర్ నాయుడు

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 16: అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 18వ డివిజన్ ఆర్ అగ్రహారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మెయిన్ రోడ్డు నుంచి రాయబద్రి మేడ గాంధీ బొమ్మ సెంటర్ వరకు రూ.85 లక్షల ఎన్‌కాప్ నిధులతో నిర్మిస్తున్న పనులను పరిశీలించారు.

డీఎస్సీ నియామకాల్లో రిజర్వేషన్ సక్రమంగా పాటించడం లేదు...

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 16: డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, బీసీఅభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని హైకోర్టు న్యాయవాది, సామాజిక న్యాయకేంద్ర రాష్ట్ర కన్వీనర్ వై.కోటేశ్వరరావు(వైకే) గురువారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. డీఎస్సీలో కూడా రిజర్వేషన్ అమలుపై అభ్యర్థులకు త్రీవస్థాయిలో అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. రిజర్వేషన్ అమలు విధానాన్ని ఇంద్రసాహినీ, రాజేష్‌కుమార్ ధారియా వంటి కేసుల్లో అత్యున్నత న్యాయస్థానం స్పష్టంగా పేర్కొన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాలో, విద్యాసంస్థల్లో సీట్లు కేటాయింపుల్లో కానీ తొలుత 50శాతం జనరల్ కేటగిరి ద్వారా, తరువాత ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు కూడా మెరిట్ ప్రకారం ఎంపిక చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

చిప్స్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 16: స్థానిక చౌడవరంలోని చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో గురువారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు బీఫార్మసీ, ఫార్మాడీ విద్యార్థులు 55మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక జీతం రూ.2.50లక్షలు అందజేస్తారని తెలిపారు. విద్యార్థులకు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, డాక్టర్ సీఎస్ శ్రీనివాస్ అభినందించారు.

జనం చనిపోతున్నా మొద్దు నిద్రలో ప్రభుత్వం

● మొహమ్మద్ నసీర్



ఇక్బాల్ మృతదేహం వద్ద నసీర్, టీడీపీ నేతలు

గుంటూరు, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): డయేరియాతో జనం చనిపోతున్నా ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్ర వీడడం లేదని టీడీపీ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ అన్నారు. డయేరియా బారినపడి గురువారం రాత్రి చనిపోయిన రైలుపేటకు చెందిన ఇక్బాల్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ కూలి పని చేసుకుంటూ ముగ్గురు చిన్నారులను పోషించుకునే 38 ఏళ్ల ఇక్బాల్ చనిపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా, నగర కమిషనర్ చర్యలు చేపట్టకపోతే వారి కార్యాలయాలను ముట్టడించి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

చిరు వ్యాపారులకు అండగా వుంటా: నసీర్

చిరువాప్యారులకు అన్నివిధాలా అండగా వుంటానని నసీర్ హామీ ఇచ్చారు. 'నేనూ.. నా నియోజకవర్గం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న పూల మార్కెట్లో పర్యటించి, వ్యాపారస్తులు, కూలీలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో రబ్బాని, ఖాదర్, నాగిరెడ్డి, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లను మభ్యపెట్టి మోసగిస్తున్న సీఎం: శివరామయ్య

గుంటూరు, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర పేర్లతో పొగిడి వలంటీర్లను సీఎం జగన్‌రెడ్డి మభ్యపెడుతున్నారని టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. వలంటీర్లు ప్రభుత్వంలో పర్మినెంట్ ఉద్యోగాలు వస్తాయి అని ఆశించి చాలామంది తక్కువ జీతం ఇచ్చినా వలంటీర్లుగా చేశారన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ సొమ్ము 392 కోట్లు వాలంటీర్లకు పంచిపెట్టి తన కోసం ఎన్నికలలో పనిచేయాలని ముఖ్యమంత్రి కోరడం దుర్మార్గమన్నారు.

18న నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ జిల్లా కార్యవర్గ ఎన్నిక

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి16: స్థానిక బ్రాడీపేట, తాలుకా ఆవరణలోని శ్రీనివాస భవనంలో ఈనెల 18వ తేదిన నాల్గో తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు ఆ సంఘ జిల్లా అధ్యక్షులు ఎస్ కొండయ్య శుక్రవారం ప్రకటన తెలిపారు. ఎన్నికలను ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి సంఘ రాష్ట్ర కోశాధికారి ఆర్ శ్రీనివాసరావు పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ఎన్నికలకు సంఘసభ్యులందరూ హజరవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, ఫిబ్రవరి 16: విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా టౌన్-3 సబ్ డివిజన్ పరిధిలోని కేవీపీకాలనీ, శ్రీనివాసరావుతోట 60 అడుగుల రోడ్డు, కృష్ణబాబు కాలనీ, జోసఫ్‌నగర్, కోదండరామయ్యనగర్, కొత్తకాలనీ, కావేరి కాలనీ, కామాక్షీనగర్, మిర్చియార్డు రోడ్డు, లాలుపురం, ఏటుకూరు, బొంతపాడు, ఆర్ అగ్రహారం, నల్లచెరువు, ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఈఈ బి రాజమోహన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆడపిల్లలకు విద్య తప్పనిసరి

తాడికొండ, ఫిబ్రవరి 16: ఆడపిల్లలకు విద్య తప్పనిసరి అని ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు పేర్కొన్నారు. శుక్రవారం లాం చలపతి ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాలికల విద్యపై అవగాహన కార్యక్రమాన్ని లాం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఆడపిల్లల విద్య అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడటమే కాకుండా పేదరికాన్ని తగ్గించి ఆర్థికవ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందేందుటకు సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో లాం పంచాయతీ కార్యదర్శి ఈ శ్రీనివాసరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జీ నాగరాజు పాల్గొన్నారు.

ఆర్వీఆర్‌అండ్‌జేసీలో ముగిసిన కొలరిడో

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 16: విద్యార్థుల విజ్ఞానం, వినోదాత్మకత, క్రీడల్లో తమ నైపుణ్య ప్రతిభను చాటుకునేందుకు వీలుగా చౌడవరంలోని ఆర్వీఆర్‌అండ్‌ జేసీలో రెండురోజులుగా నిర్వహిస్తున్న కొలరిడో సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచేందుకు ఉత్సాహం చూపారు. వివిధ విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా మొత్తం రూ.5లక్షల ప్రోత్సాహక నగదు బహుమతులను, సర్టిఫికెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● చౌడవరంలోని ఆర్వీఆర్‌అండ్ జేసీలో నేడు 39 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తు న్నామ న్నారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎడ్వైజర్ ప్రొఫెసర్ వజ్జా సాంబ శివరావు, ప్రముఖ సినీ హీరో తొట్టెంపూడి గోపీచంద్ పాల్గొనున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు.



వేడుకల్లో విద్యార్థుల నృత్యప్రదర్శనలు

ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు చేపట్టాలి

● కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 16: తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు చేపట్టి శుద్ధి నీటిని సరఫరా చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ, మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, నగరపాలక సంస్థ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, ప్రభుత్వ ల్యాబ్‌ల అధికారులు, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరితో కలసి సమీక్ష నిర్వహించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ఐదు డయాలసిస్ యూనిట్లు ఉన్నాయని తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే నిర్వహించడానికి వైద్య ఆరోగ్య శాఖ, సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జగిందన్నారు. ఇంటింటి సర్వే బృందాలు అస్వస్థత లక్షణాలున్న వారిని గుర్తించి వారు మందులు వాడుతున్నారా లేదా? సరైన చికిత్స తీసుకుంటున్నారా లేదా అని నిరంతరం పర్యవేక్షిస్తూ వుండాలన్నారు. కాలువల్లో మురుగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని జీఎంసీ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ డాక్టర్ శోభారాణి, డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ శ్రావణబాబు, డాక్టర్ సతీష్, డాక్టర్ రత్నమన్మోహన్, డాక్టర్ ఎల్.జయలక్ష్మమ్మ, ప్రొఫెసర్ బయాలజిస్ట్ ఎన్.ఎం.ఎస్.రావు, ఆర్.చంద్రిక తదతరలుఉ పాల్గొన్నారు.

ఓటరు జాబితా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

● 11 చెక్ పోస్టుల ఏర్పాటు. .368 సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు ● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో కలెక్టర్, ఎస్పీ



ఎన్నికల సంసిద్ధతపై ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 16: జిల్లాలో ఓటరు జాబితాకు సంబంధించిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో సక్రమంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్‌కుమార్ మీనాకు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి మీనా ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ఏర్పాట్లు, ఓటరు దరఖాస్తుల పరిష్కారం, భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలకసంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ ట్రైనీ ఎస్పీ మనోజ్ హెగ్డే , జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాకు సంబంధించి ఫారం -6 , 7 మరియు 8 దరఖాస్తులను పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో సక్రమంగా విచారించి ఈఆర్‌ఓలు పరిష్కరించేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ, రాష్ట్ర, పంచాయితీ రహదారులపై 11 ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో ప్రాథమికంగా 368 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు గుర్తించడం జరిగిందన్నారు. సమావేశంలో ఆర్డీవో శ్రీఖర్, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, కలక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ శిరీష, పోలీసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా మార్పులు చేర్పులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● కమిషనర్ కీర్తి చేకూరి



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి16: ఓటర్ల తుది జాబితా అనంతరం అందిన మార్పు, చేర్పు, తొలగింపుల దరఖాస్తులను బూత్ లెవల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో వెరిఫికేషన్ చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఎన్నికల విభాగ అధికారులకు తెలిపారు. శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో ఓటర్ల తుది జాబితా అనంతరం అందిన వివిధ ఫారాలు, వాటి పరిష్కారాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓట్ల తొలగింపు దరఖాస్తులు వస్తే జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం తప్పనిసరి అని అన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 22 మంది సెక్టోరల్ అధికారులు, 22 మంది రూట్ అధికారులను నియమిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్‌ఓలు సీహెచ్ శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, కె.వెంకటలక్ష్మి, ప్రదీప్ కుమార్, ఎన్.శ్రీనివాసరావు, మేనేజర్ శివన్నారాయణ, ఎన్నికల విభాగ సూపరిండెంట్ పద్మ, డిప్యూటీ తహసీల్దార్లు బి.భాస్కర్, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

● గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతుగా నగరంలో ప్రదర్శన



లాడ్జి సెంటర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ప్రజా, రైతు సంఘాలు, వామ పక్షాల నాయకులు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి16: కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలకు, సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తుందని, వీటిని తిప్పికొట్టాలని ప్రజా, రైతుసంఘాలు, వామపక్షాల నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెకు మద్దతుగా నగరంలో కార్మిక సంఘాలు, రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శంకర్ విలాస్ సెంటర్ నుంచి లాడ్జీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నిరసనల్లో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై.నేతాజి, ఎఫ్‌టీయూ నాయకులు యు.గనిరాజు, ఏరువాక రైతు కూలీ సంఘం నాయకులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'త్రయి' పుస్తకావిష్కరణ సభ




పుస్తకావిష్కరణలో పాల్గొన్న సాహితీవేత్తలు, ఆలయ కమిటీ సభ్యులు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి16: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శుక్రవారం భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ 30వ వార్షికోత్సవం సందర్భంగా త్రయి పుస్తకావిష్కరణ సభా కార్యక్రమం జరిగింది. సభాధ్యక్షులుగా ఆలయ పాలకమండలి అధ్యక్షులు సీహెచ్ మస్తానయ్య, గ్రంథ సమీక్షకులుగా డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి, కే స్వరాజ్యలక్ష్మి, నూతలపాటి తిరుపతయ్య, వెంపటి సత్యనారాయణ, ప్రచురణ కర్తలు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, ఆవుల అచ్యుతరామయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు వ్యవహరించారు. డాక్టర్ నార్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొని త్రయి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి గ్రంథ సమీక్ష చేశారు. తొలుత గోష్ఠి సభ్యులచే ఆదిత్య హృదయం, విష్ణుసహస్రనామ పారాయణం జరిగింది.

పేదల జీవితాలకు భరోసానిచ్చింది చంద్రబాబే

● జగన్ చెప్పేవన్నీ మోసపు మాటలే..
● రాజధాని అమరావతి రైతులు



ప్లకార్డులను ప్రదర్శిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

తుళ్లూరు, ఫిబ్రవరి 16: రాజధాని అమరావతిలో పేదల జీవితాలకు భరోసానిచ్చింది చంద్రబాబేనని మండల తెలుగుదేశం పార్టీ పేర్కొంది. సీఎం జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చేముందు పేదలకు ఐదువేల పింఛన్ ఇస్తానని చెప్పి ఎగ్గొట్టడం.. కూలీలకు ఉపాధి లేకుండా చేయటాన్ని నిరసిస్తూ శుక్రవారం తుళ్లూరులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, దళిత నేతలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అమరావతిని విధ్వంసం చేసి రైతులను, రైతు కూలీలను ముంచావు.. అసైన్డ్ రైతులకు ఐదేళ్లుగా కౌళ్లు చెల్లించకుండా మాట తప్పావు.. నిన్ను నమ్మం జగన్.. అని ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ, దళిత జేఏసీ నేతలు మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఓట్లకోసం ఫిరంగిపురం సభలో మోసపు మాటలు సీఎం చెప్పాడన్నారు. అమరావతి రాజధానిలో వేలమంది పేదలకి స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు చంద్రబాబు కల్పిస్తే, వైసీపీ ప్రభుత్వం ఉపాధే లేకుండా చేసిందన్నారు. అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ నేతలు పూలదండలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, నూతల పాటి రామారావు, జిల్లా ఐ టీడీపీ నాయకులు టీ సురేంద్ర, మండల అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, ఎస్సీ సెల్ దళిత జేఏసీ నాయకులు చిలకా బసవయ్య, చేకూరి రవి, మేరిగ నాగేశ్వరావు, సరిగల డేవిడ్, జె.ఏడుకొండలు, మహిళా దళిత జేఏసీ కన్వీనర్ అంకం సువర్ణకమల, టీడీపీ నాయకులు కె.అప్పారావు, నరసింహారావు, యు.సాంబశివరావు, జె.అనిల్, పి.గణేష్, ఎం.సుభాని, ఎం.శ్రీనివాసరావు, కె.నరసింహరావు, ఎం.లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

ఆట, మాట, పాటలతో సమాజంలో మార్పు

● వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 16: ఆట, మాట, పాటల ద్వారా సమాజంలో మార్పు తేగలమని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. శుక్రవారం గుంటూరులో జనచైతన్య వేదికహాల్లో ప్రముఖ తత్వవేత్త, రచయిత జయరాజుతో ముఖాముఖీ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రనాయక్ అధ్యక్షత వహించారు. తత్వకవి జయరాజు అందించిన శిలా నీవే.. శిల్పి నీవే.. శిల్పం నీవే గీతం వసంతోత్సవ సభ ఈనెల 28న సాయంత్రం గుంటూరులోని వేంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరుగుతుందని లక్ష్మణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జయరాజు ప్రసంగిస్తూ ఈ గీతాన్ని లక్షలాదిమంది ఆదరించారని, తద్వారా తన జీవితం సార్థకమైందన్నారు. ఈనెల 25 నుంచి మార్చి 8 వరకు ఓటు వేద్దాం - ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం అనే నినాదంతో రాష్ట్రస్థాయి కళాజాతను నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు ప్రసంగిస్తూ జయరాజు రచనలు ప్రజల మధ్య ఐక్యతను పెంచేవిగా, ఆలోచింపచేసేవిగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా జయరాజు తత్వగీతం ద్వితీయ ముద్రణ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కోశాధికారి ఆర్.పిచ్చయ్య, కొరటిపాటి పావని, స్టెప్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇమ్రాన్, అబ్బూరి కోటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

కుళాయి కనెక్షన్ ఇవ్వలేదన్న మనస్తాపంతో....

● సెల్ టవర్ ఎక్కిన శారద కాలనీ వాసి

గుంటూరు కార్పొరేషన్ అధికారులు తనకు మంచినీటి ట్యాప్ ఇవ్వలేదని మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి శుక్రవారం సెల్‌టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశాడు. గుంటూరు శారదా కాలనీ 16వ లైన్‌కు చెందిన తెలగ కోటేశ్వరరావు కుళాయి కనెక్షన్ కోసం మున్సిపల్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు. అనేక పర్యాయాలు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగినా అతనికి ట్యాప్ కనెక్షన్ ఇవ్వలేదు. మున్సిపల్ అధికారుల వ్యవహారంతో శ్రీనగర్ 7వ లైన్ చివరలో ఉన్న సెల్‌టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. సమాచారం అందుకున్న అరండల్‌పేట సీఐ వెంకటేశ్వరరెడ్డి అక్కడికి వచ్చి బాధితులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరిస్తాం దిగిరమ్మని సీఐ కోరగా బాధితుడు సెల్‌టవర్ దిగి వచ్చాడు.

లారీని ఢీకొన్న కారు.. ఒకరి మృతి

మేడికొండూరు, ఫిబ్రవరి 16: వేగంగా వెళుతున్న కారు అదుపు తప్పి డివైడర్‌పై నుంచి దూసుకువచ్చి ఎదురుగా వస్తున్న మినిలారీని ఢీకొన్న ఘటన మండలంలోని పేరేచర్ల ఆరవ మైలు కాలనీ వద్ద శుక్రవారం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు అక్కడికక్కడే మరణించగా కారు డ్రైవర్‌కు, మినిలారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. సీఐ జయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సత్తెనపల్లి మండలం, గుడిపూడి గ్రామానికి చెందిన షేక్ జానీబాషా (32) తన స్నేహితుని కారులో డ్రైవర్ సులేమాన్‌ను తీసుకొని గుంటూరు వస్తుండగా పేరేచర్ల వద్ద కారు అదుపు తప్పి డివైడర్ పైనుంచి రోడ్డుకు రెండోవైపున ఎదురుగా గుంటూరు నుంచి అచ్చంపేట వైపు వెళుతున్న అశోక్ లేలాండ్ మినిలారీని ఢీకొట్టి పడిపోయింది. ఈ ప్రమాదంలో షేక్ జానిబాషా తలకు తీవ్రగాయాలు కాగా అక్కడికక్కడే మరణించాడు. కారు నడుపుతున్న సులేమాన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. లారీని నడుపుతున్న నాగేశ్వరరావుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కులం పేరుతో దూషించారనే ఫిర్యాదుతో పలువురిపై కేసు నమోదు

గుంటూరు, ఫిబ్రవరి 16: తమ ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి తమను కులం పేరుతో దూషించి బెదిరింపులకు పాల్పడ్డారనే ఫిర్యాదుపై బంధువులపై కేసు నమోదు చేశారు. పట్టాభిపురం పోలీసుల కథనం మేరకు.. కోబాల్డ్‌పేట ఏడో లైనుకు చెందిన జల్లి శ్యామలాదేవికి ఇద్దరు కుమారులు. రెండో కుమారుడు జల్లి అనిల్‌కుమార్‌కు 2010లో వివాహమైంది. ఆ తరువాత జల్లి అనిల్‌కుమార్ తన భార్య అంగీకారంతో బిందునాగిని అనే మరొక ఆమెను మూడు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. వారందరూ అన్యోన్యంగా ఉంటున్నారని, అయితే బిందునాగిని తల్లి అయిన చాట్ల లక్ష్మికి తన కూతురు అనిల్‌కుమార్‌ను వివాహం చేసుకోవడం ఇష్టం లేదు. దీంతో కూతురు బిందు నాగినితో పలు దఫాలు గొడవపడింది. ఈ నెల 12న రాత్రి 10గంటల సమయంలో బిందునాగిని బంధువులు అయిన చాట్ల లక్ష్మి, లక్ష్మీదుర్గ, మౌలాబి, బాష అనే నలుగురు శ్యామలాదేవి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి కులం పేరుతో దూషిస్తూ తిడుతూ ఇంట్లో ఉన్న సామాన్లు పగలగొట్టినట్లుగా శ్యామలాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టాభిపురం పోలీసులు తెలిపారు.



మలబార్ షోరూంలో వెండి ఆభరణాల ప్రదర్శనను ప్రారంభిస్తున్న రమణరావు, అనూహ్య, అంజు, ప్రవళిక, అపర్ణ, సిబ్బంది నదీమ్, గోపికిరణ్ తదితరులు

మలబార్ షోరూంలో వెండి ఆభరణాల ప్రదర్శన ప్రారంభం

గుంటూరు, ఫిబ్రవరి 16: లక్ష్మీపురం మెయిన్ రోడ్డులోనున్న మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూంలో వెండి ఆభరణాల ప్రదర్శనను కస్తమర్లు పెద్ది రమణరావు, అనూహ్య, అంజు, ప్రవళిక, అపర్ణ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపీకిరణ్‌లు మాట్లాడుతూ ఈనెల 16 నుంచి 25వ తేదీ వరకు షోరూమ్‌లో వెండి ఆభరణాల ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో సరికొత్త వెండి ఆభరణాలు, వెండి వస్తువులు ప్రదర్శించబడుతుందని పేర్కొన్నారు. ప్రదర్శనలో భాగంగా ప్రతి రూ. 5వేల నుంచి వెండి ఆభరణాల కొనుగోలుపై రూ.500 ప్రత్యేక తగ్గింపు, వెండి వస్తువులపై ప్రత్యేకమైన ఆఫర్లను పొందనున్నట్లు తెలిపారు. మలబార్ సంస్థ నిబద్ధతలో భాగంగా వినియోగదారులకు పది న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందన్నారు. కచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టీ, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ ఉంటుందన్నారు.

దేవదాయ శాఖలో పలువురు అధికారుల బదిలీ

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 16: దేవాదాయ శాఖలో పనిచేస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ ఆ శాఖ ఉన్నత అధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు ఇన్‌చార్జి జేవీవోగా ఉన్న డి.శ్రీనివాసరావును తిరిగి లాలాపేట గ్రూప్ దేవాలయాల ఏసీగా బదిలీ చేశారు, అక్కడ ఇన్‌చార్జి ఏసీగా ఉన్న సూర్యప్రకాష్‌ను ఫనిధరం గ్రూపు దేవాలయాల ఈవోగా బదిలీ చేశారు. గుంటూరు జేవీఓగా చిత్తూరు జిల్లా బోయకొండ గంగమ్మ దేవస్థానం ఏసీ గా ఉన్న చంద్రమౌళిని నియమించారు. గతంలో గుంటూరు డీసీగా పనిచేసిన ఈ.చంద్రశేఖరరెడ్డిని శ్రీశైలం దేవస్థానం ఏఈఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

శ్రీ విజయ గణపతి స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి16: స్థానిక ఎస్వీఎన్ కాలనీ, శ్రీ విజయ గణపతి స్వామి వారి 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విశేష సంఖ్యలో దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆలయ పాలకమండలి సభ్యులు పర్యవేక్షించారు.

డయాలసిస్ వార్డులో అపరిశుభ్రతపై అసంతృప్తి



డయాలసిస్ వార్డును పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 16: గుంటూరు జిల్లా ఆసుపత్రి డయాలసిస్ వార్డులో అపరిశుభ్రతపై సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ అసంతృప్తి వ్యక్తంచేశారు. శుక్రవారం డయాలసిస్ వార్డును ఆయన పరిశీలించారు. నాట్కో అధినేత నన్నపనేని వెంకయ్య చౌదరి నెఫ్రాలజీ వార్డును ఎంతో అందంగా తీర్చిదిద్ది రోగులకు అందుబాటులో తీసుకునివస్తే సిబ్బంది వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ఎంవో డాక్టర్ సతీష్ కుమార్, నెఫ్రాలజీ హెచ్‌వోడీ డాక్టర్ శివరామకృష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ సజని పాల్గొన్నారు.

పానీపూరి బండ్లపై చర్యలు తీసుకోవడం హాస్యాస్పదం

● అహల్య ట్రస్ట్ డైరెక్టర్, డాక్టర్ శనక్కాయల రాజకుమారి



జీజీహెచ్‌లో బాధితులను పరామర్శిస్తున్న శనక్కాయల రాజకుమారి

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి16: కలుషిత నీటి సరఫరాను కట్టడి చేయకుండా నగరంలో పానీపూరి బండ్లపై చర్యలు తీసుకుంటున్న అధికారుల తీరు హాస్యాస్పదంగా ఉందని అహల్య ట్రస్ట్ డైరెక్టర్, టీడీపీ నాయకులు డాక్టర్ శనక్కాయల రాజకుమారి అన్నారు. శుక్రవారం జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న డయోరియా బాధితులను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ రెండు రోజులోనే కేవలం శారదకాలనీలో దాదాపు 25 డయోరియా కేసులు నమోదు అయ్యాయని, అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. అయినప్పటికీ అధికారుల్లో ఎటువంటి చలనం లేదని విమర్శించారు. రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారిస్తున్న ప్రభుత్వం స్వచ్ఛమైన మంచి నీళ్లు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే సురక్షిత నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

టుబాకో బోర్డు వైస్ ఛైర్మన్‌గా 'గుత్తా'



టుబాకో బోర్డు వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైన గుత్తా వాసుబాబును అభినందిస్తున్న అధికారులు, వ్యాపారులు

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 16 గుంటూరు టుబాకో బోర్డు వైస్ ఛైర్మన్‌గా గుత్తా వాసుబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఈ ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లా వలివేటి వారిపాలెంకు చెందిన వాసుబాబు గుంటూరులో స్థిరపడ్డారు. వాసుబాబు తండ్రి గుత్తా వెంకట సుబ్బయ్య ప్రకాశం జిల్లా జడ్పీ ఛైర్మన్‌గా పనిచేశారు. పొగాకు వ్యాపార రంగంలో వివాద రహితుడుగా పేరొందిన వాసుబాబు వైస్ ఛైర్మన్‌గా ఎన్నిక కావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మను ముద్రించాలి

● దళిత సంఘాల నాయకుల డిమాండ్



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 16: భారత కరెన్సీ నోట్లపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని పలు దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏసీ కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవన్‌లో రాష్ట్ర ఎమార్పీఎస్, అంబేద్కర్ ఆశయ సాధన సమితి జాతీయ అధ్యక్షులు కాల్వ రవి అధ్యక్షతన దళిత సంఘాల నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేది మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు స్పష్టం చేశారు. సమావేశంలో దళిత సంఘాల నాయకులు గోళ్లమూడి రాజా సుందరంబాబు, అన్నవరపు కిషోర్, రెంజర్ల రాజేష్, నల్లపు నీలంబరం, బొమ్మిశెట్టి దుర్గా, చార్వాక, అడపా మోహన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించండి

● మహా శివరాత్రి ఏర్పాట్లపై సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్

తెనాలి రూరల్, ఫిబ్రవరి 16: మార్చిలో జరిగే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారిని దర్శించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలని సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో ప్రఖార్‌జైన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి పరిధిలోని వడ్లమూడి బాలకోటేశ్వరస్వామి ఆలయం (క్వారీ) తిరునాళ్లకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉదన్నారు. భక్తులందరికీ పరిశుభ్రమైన నీరు, టాయిలెట్లు, ఇతర సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తెనాలి-గుంటూరు ప్రధాన రహదారి వెంట ఉండటంతో ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా సిబ్బందిని నియమించాలని డీఎస్పీకి సూచించారు. ఆలయ అధికారులకు క్యూలైన్స్, ఇతర విషయాలపై చర్చించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎక్కడా కూడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చట్టప్రకారం చేపట్టవలసిన చర్యలను అమలు చేయాలని ఆయన ఆదేశించారు. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



పుర వీధుల్లో సూర్యప్రభవాహనంపై ఊరేగింపుగా వస్తున్న స్వామివారు

వైభవంగా రథసప్తమి

తెనాలి రూరల్, ఫిబ్రవరి 16: రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని సూర్యప్రభవాహనంపై శ్రీసూర్యనారాయణస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని బాలాజీరావుపేట అయ్యప్ప ప్రధాన దేవాలయంలో దర్భా హరిబాబుగురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం రథసప్తమి వేడులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు ఆలయం నుంచి పట్టణ పురవీధుల్లో సూర్యప్రభ వాహనంపై మేళతాళాలతో ఊరేగింపుగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

● పట్టణ, మండల గ్రామాల్లోని పలు ఆలయాల్లో రథసప్తమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని మారీసుపేట అప్పలస్వామి దేవాలయంలో రథసప్తమిని పురస్కరించుకుని మహాసౌర సహిత అరుణ హోమాన్ని శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు లంక శివానంద్‌కుమార్, శివాంజనేయప్రసాద్, కూనపల్లి నారాయణస్వామి పలువురు భక్తులు పాల్గొన్నారు.

● పొన్నూరు టౌన్: పట్టణంలోని నేతాజీనగర్ కోదండ రామాలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. రథసప్తమి, ఆలయ 34వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మూలవిరాట్లకు 108 లీటర్ల ఆవు పాలు, పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించారు. ఆలయంలో మహాశాంతి హోమం నవగ్రహ, సుదర్శన, గణపతి హోమాలు నిర్వహించారు.

టీడీపీ గెలుపు భావితరాల భవిష్యత్తుకు మలుపు

● పెమ్మసానితో నన్నపనేని రాజకుమారి



నన్నపనేని రాజకుమారికి పుష్పగుచ్ఛం అందిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌రావు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 16: తెలుగుదేశం పార్టీ గెలుపు భావితరాల బంగారు భవిష్యత్తుకు మలుపని మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారిని పెమ్మసాని చంద్రశేఖర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న పరిస్థితులపై ఇరువురూ చర్చించారు. ఎన్నికల సమయం మరో 60 రోజులు మాత్రమే ఉందని వైసీపీ కుట్రపూరిత విధానాలపై అప్రమత్తంగా ఉంటూ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు జాగ్రత్తలు వహించాలన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఈ ఎన్నికలతో ముడిపడి ఉన్నాయని దుర్మార్గపు పాలనను అంతంచేసి అభివృద్ధి ప్రదాత చంద్రబాబును గెలిపించుకునేలా మనందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామన్నారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 16: ప్రతిఒక్కరూ తమ ఇంటి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పట్టణ ప్రజలను కోరారు. స్థానిక నందులపేటలోని ఏకలవ్య కాలనీలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే ర్యాలీని పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా జ్వర పీడితులు ఉండే పట్టణంలోని జిల్లా వైద్యశాలతో పాటు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వివిధ రకాల రక్త పరీక్షలను చేసి ఉచితంగా మందులను పంపిణీ చేస్తారని తెలిపారు. మరిన్ని సలహాల కోసం ఆరోగ్య కార్యకర్త లేదా ఆషా కార్యకర్తను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆవుల కోటయ్య, తాడిబోయిన రమేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హెలెన్ నిర్మల, అసిస్టెంటు మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, యూఎల్‌బీ ఆరోగ్య విస్తరణాధికారి అందె చంద్రమౌళి, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఉమాకాంత్, పున్నారెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ సుబ్బారావు, వార్డు సెక్రెటరీ అనిత, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 16: పట్టణ సుందరీకరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక కోరారు. పట్టణంలోని మూడో వార్డులో శుక్రవారం పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆవుల కోటయ్య, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, ఆర్‌ఐ మోహన్ కృష్ణ, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సుబ్బారావు, కుమార్ సచివాలయ సిబ్బంది, మున్సిపల్ ఎలక్ట్రికల్ గ్రీనరి సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరం

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 16: స్థానిక చెంచుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కోస్తాంధ్ర అధ్యక్షుడు పల్నాటి నాగరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, పెథాలజిస్టు రాధాబాయి, వైద్యశాల సిబ్బంది బసవయ్య, రమాదేవి, శ్యామల, టెక్నీషియన్ శ్రీను, హ్యూమన్ రైట్స్ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు సహకరించాలి: యూటీఎఫ్

చేబ్రోలు, ఫిబ్రవరి 16: సీపీఎస్ రద్దు చేస్తూ ఓపీఎస్ అమలు చేసేందుకు సహకరించాలని యూటీఎఫ్ నాయకులు టీడీపీ నాయకులను కోరారు. శుక్రవారం చేబ్రోలు టీడీపీ కార్యాలయానికి వచ్చిన యూటీఎఫ్ నిర్వాహకులు చేబ్రోలు మండల టీడీపీ అధ్యక్షుడు మైలా వెంకట రామరాజును కలిసి వినతిపత్రం అందచేశారు. ఓపీఎస్ అమలు చేసేలా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

దివ్యాంగునికి ట్రై సైకిల్ అందజేత



దివ్యాంగునికి ట్రై సైకిల్‌ను అందిస్తున్న వెంకటరమణ, హెల్పింగ్ సోల్జర్స్ సభ్యులు

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 16: స్థానిక మారీసుపేటలోని రావి అమ్మయ్య నగర్‌లో శుక్రవారం గొట్టుముక్కుల వెంకటరమణ కుటుంబ సభ్యుల సహకారంతో హెల్పింగ్ సోల్జర్స్ సంస్థ అధ్యక్షుడు ఇనయతుల్లా దివ్యాంగునికి ట్రై సైకిల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైతన్య కళాశాల అధ్యాపకుడు సునీల్, హెల్పింగ్ సోల్జర్స్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

● సీఐటీయూనేత బాబుప్రసాద్



తెనాలిలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 16: కేంద్ర ప్రభుత్వం రవాణారంగంపై నూతనంగా తీసుకువచ్చిన చట్టం ట్రాన్స్‌పోర్టు కార్మికులకు తీవ్ర నష్టం చేకూర్చేదిగా ఉందని ఆ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నాయకులు బాబుప్రసాద్ అన్నారు. ప్రమాదకర క్రిమినల్ చట్టాలను వెంటనే రద్దుచేయాలని కోరుతూ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికులు పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం ఎదుట రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు కొల్లిపర బాబుప్రసాద్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నూతన చట్టాలు ప్రజా వ్యతిరేక చట్టాలని ఆరోపించారు. రవాణా రంగంలో తీసుకువచ్చిన చట్టం కార్మికుల నడ్డివిరిచేలా ఉన్నాయని విమర్శించారు. రోడ్డు భద్రతా చర్యలు తీసుకోకుండా కార్మికులపై చట్టాలు ప్రయోగించడం దుర్మార్గమన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమైన అంశాలపై ప్రభుత్వం శ్రద్ధ వహించాలని అలా కాకుండా కార్మికులకు శిక్ష, జరిమానాలు విధించేలా చట్టాలు చేయడం తగదన్నారు. తక్షణమే ఆ చట్టాలను వెనక్కితీసుకోవాని లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో హుస్సేన్ వలి, పలువురు సంఘ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు, కార్మికులను బీజేపీ మోసగించింది

ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివసాంబిరెడ్డి

కొల్లిపర, ఫిబ్రవరి 16: రైతులను, కార్మికులను బీజేపీ ప్రభుత్వం అన్ని విధాలా మోసగించినట్లు ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొల్లిపరలో సంయుక్త కిసాన్‌మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి జిల్లా గ్రంథాలయం సెంటర్ వరకు వివిధ కార్మిక సంఘాల నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం తీసుకువస్తామని, విద్యుత్ చట్ట సవరణను ఉపసంహరించుకుంటామనిచెప్పి ఆచరణలో వాటిని తుంగలో తొక్కినట్లు తెలిపారు. సీఐటీయూ మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైనట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లోల రమేష్, గోదా సుందరరావు, ముద్రబోయిన మల్లేశ్వరి, గోదా దీనమ్మ, మేరుగ మరియమ్మ, ఎ.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కొల్లిపరలో నిరసన తెలుపుతున్న వివిధ కార్మిక సంఘాల నాయకులు



పొన్నూరు ఐల్యాండ్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు

పొన్నూరులో...

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 16: కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు కోరారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు ఐల్యాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి రామారావు మాట్లాడుతూ కార్మికులకు అనుకూలంగా ఉన్న 40చట్టాలను కేంద్ర ప్రభుత్వం యజమానులకు అనుకూలంగా రూపొందించిందని ఆరోపించారు. నరేంద్రమోదీ కార్మిక కర్షక వ్యతిరేకి అని ఆరోపించారు. 2014లో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు కాలేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుకు కట్టపెడుతున్న ఘనత బీజేపీ ప్రభుత్వానిది అని ఆరోపించారు. 32మంది బలిదానాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుకి ఇస్తామని చెప్పటం ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తుందన్నారు. రైతు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు రోశయ్య, దేవరకొండ కోటేశ్వరరావు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

చేబ్రోలులో...

చేబ్రోలు, ఫిబ్రవరి 16: కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు విడనాలడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దండా లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం చేబ్రోలులో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మికవర్గం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని వైసీపీ ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్లకు సంపద దోచిపెడుతున్నారని ఆరోపించారు. ప్రజల మధ్య విభజన విద్వేషపు భావజాలాలను వెదజల్లుతూ ఎన్నికల ప్రయోజనాలకోసం పాకులాడుతున్నారన్ని ఆరోపించారు. కేంద్రం తెచ్చిన మూడు వ్యవసాయ నల్లచట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అలాగే రవాణా రంగాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి సీహెచ్ హనుమంతరావు, సత్యనారాయణ, సుబ్బారావు, షేక్ మస్తాన్ వలి, చింతల శ్రీను, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయండి

●మున్సిపల్ కమిషనర్ శేషన్న

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 16: పట్టణ పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న అధికారులను ఆదేశించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని 15వ వార్డులోని డాక్టర్ అంబేద్కర్ కాలేజిలో పోలింగ్ కేద్రాలను, వాసిరెడ్డి లక్ష్మీపతి మున్సిపల్ ప్రైమరీ స్కూల్, చినరావూరులోని పోలింగ్ కేంద్రాలను, 34వ వార్డులోని శ్రీమంటి హనుమయ్య సత్రం, బాలాజీరావుపేటలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించి మౌలిక వసతులు తాగునీరు, విద్యుత్‌ను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అవుట్ డోర్ పర్యవేక్షణలో భాగంగా పట్టణంలోని 12, 13, 14, 15వ వార్డులను సందర్శించి పారిశుధ్య పనులను పర్యవేక్షించి అధికారులకు, కార్మికులకు పలు సూచనలను చేశారు. అందులో భాగంగా రామలింగేశ్వరపేట, చినరావూరు, చినరావు తోటలోని డ్రెయిన్లను, తడిచెత్త, పొడిచెత్త సెగ్రిగేషన్ పక్రియను, ఆ ప్రాంతంలో నిర్వహిస్తున్న వ్యాపారాలకు, షాపుల డీఅండ్‌వో ట్రేడ్ లైసెన్సులను పరిశీలించి, పురపాలక సంఘ చట్ట పరిధిలో నిర్వహించే షాపులకు డీఅండ్‌వో ట్రేడ్ లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం వాటిని రెన్యూవల్ చేసుకోవాలని తెలిపారు. ట్రేడ్ లైసెన్సులు లేని వ్యాపారులు, షాపు యజమానులపై మున్సిపల్ యాక్టు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంటు సిటీ ప్లానర్, డీఈలు, ఏఈలు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి రూరల్, ఫిబ్రవరి 16: రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కృషిచేయాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. శుక్రవారం పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఇంజనీరంగ్ కళాశాలలో 5, 21వ వార్డుల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, బూత్ లెవెల్ ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలందరికీ మంచి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదానసీమ, పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

● కొల్లిపర: ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, ముఖ్యనాయకులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

సమావేశంలో సర్పంచ్ పిల్లి రాధిక, ఎంపీపీ భీమవరపు పద్మావతి, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి గుడిబండి చినవెంకటరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జొన్నల శివారెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు, అద్దంకి బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డీఎస్పీ

తెనాలి రూరల్, ఫిబ్రవరి 16: డివిజన్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శుక్రవారం తెనాలి నూతన డీఎస్పీ ఎమ్.రమేష్ ఎమ్మెల్యే శివకుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ డివిజన్‌లో నేర నియంత్రణకు కృషి చేయాలన్నారు.

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పతాకం రెపరెపలాడాలి

● మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పాల్గొన్న పార్టీ శ్రేణులు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 16: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పతాకం రెపరెపలాడాలని అందుకు పార్టీ శ్రేణులందరూ కలిసికట్టుగా పనిచేయాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చెప్పారు. శుక్రవారం పట్టణంలోని 33, 34వ వార్డుల నాయకులు, కార్యకర్తలతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెనాలి నియోజవర్గంలో బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీ కేడర్‌ను దెబ్బతీసేలా అనేక పుకార్లను వైసీపీ తెరపైకి తీసుకువస్తోందన్నారు. ఆ పుకార్లను పార్టీ శ్రేణులు నమ్మవద్దని అన్నారు. ఎన్నికలు అతి సమీపంలో ఉన్నాయని ఐదు సంవత్సరాలు వైసీపీ పాలనలో ఎన్నో అవమానాలు, అక్రమ కేసులను కూడా చవిచూశామని వాటన్నింటికి తిరిగి సమాధానం చెప్పే సమయం అతిసమీపంలో ఉందన్నారు. వార్డులోని ప్రతి ఇంటికీ తిరుగుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ కల్పిస్తూ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి వివరించి బాబు ష్యూరిటీ బాండ్లను అందించాలన్నారు. గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లనుండి గుణపాఠం నేర్చుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తొలుత మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను వైకుంఠపురం మాజీ అధ్యక్షుడు చల్లా పుల్లారావు, బీసీ సంఘం నాయకులు మేడిబోయిన గంగాధర్ తదితరులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. పెద్దసంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్న క్యాంటీన్‌లు



ఆహారం పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 16: పట్టణంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయని టీడీపీ నాయకులు తెలిపారు. మార్కెట్ సెంటరులోని అన్న క్యాంటీన్‌లో శుక్రవారం ఎన్నార్టై విద్యా సంస్థల యాజమాన్యం సహకారంతో, శివాజీ చౌక్‌లో అన్న క్యాంటీన్‌లో ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాధవీలత దంపతుల సహకారంతో పేదలకు ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో, గోగినేని రమేష్, సోమవరపు సాంబశివరావు, క్రొత్తపల్లి రమేష్, మాదల కోటేశ్వరరావు, వెనిగళ్ల శివప్రసాద్, గుమ్మడి ప్రసాద్, ముళ్ళపూడి వెంకట్, అక్కిశెట్టి వెంకటేశ్వరావు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కుట్రపూరితంగా డీఎస్పీ జనార్దన్‌రావు బదిలీ

● శ్రీకృష్ణదేవరాయ కాపు జాయింట్ యాక్షన్ కమిటీ

తెనాలి రూరల్, ఫిబ్రవరి 16: తెనాలి డీఎస్పీగా పనిచేసిన జనార్ధనరావు ఆకస్మిక బదిలీ కుట్రపూరితంగా జరిగిందని తెనాలి డివిజన్ శ్రీకృష్ణదేవరాయ కాపు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఆరోపించారు. శుక్రవారం తెనాలి కొత్తపేటలో యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ చందు సాంబశివుడు, తోటకూర వెంకటరమణారావు పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో డీఎస్పీగా జనార్ధనరావు బాధ్యతలు చేపట్టకముందు అక్రమ మద్యం, అక్రమ ఇసుక రవాణ, గంజాయి, గూండాయిజం వంటివి పెట్రేగిపోయాయని రాజకీయ వత్తిళ్లకు తట్టుకోలేక ఇక్కడ పోలీస్ యంత్రాగం కూడా చూసీచూడనట్లు వ్యవహరించేవారని ఆరోపించారు. డీఎస్పీగా జనార్ధనరావు బాధ్యతలు చేపట్టిన తరువాత వాటన్నింటిపై ఉక్కుపాదం మోపారన్నారు. తెనాలి ప్రాంతంలో ఉంటే అక్రమ వ్యాపారాలు సాగడంలేదని అతడిని ఇక్కడి నుంచి పంపించారని మండిపడ్డారు. ఇందులో వైసీపీ నాయకుల ప్రమేయమే ఎక్కువగా ఉందని రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పితీరుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు, బీజేపీ నాయకులు అడపా సంపత్‌రాయుడు, జనసేన పార్టీ నాయకులు టి.వెంకటరమణారావు, హెచ్.గౌరిశంకర్, తెనాలి కేఎస్ఎస్ అధ్యక్షుడు టి.నరసింహారావు, జనసేన నాయకులు బి.రవికాంత్, ఎర్రు వెంకయ్యనాయుడు, గ్యాలం వేణు, వి.మురళి, పి.సాయి, కోట అక్కేశ్వరరావు, నన్నపనేని రాంబాబు, తదితరులు పాల్గొన్నారు



నరేంద్ర కుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన గోళ్లమూడిపాడు వైసీపీ నాయకులు

ప్రజా విశ్వాసం కోల్పోయిన వైసీపీ ప్రభుత్వం

● మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 16: వైసీపీ ప్రభుత్వం అవలంభించిన అవినీతి అక్రమాలతో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని గోళ్లమూడిపాడు గ్రామానికి చెందిన వందలాది మంది వైసీపీ వర్గీయులు శుక్రవారం నరేంద్రకుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. చింతలపూడి నరేంద్రకుమార్ స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలపై ఈ సందర్భంగా నరేంద్రకుమార్ ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికలో టీడీపీ, జనసేన పొత్తుకు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గోళ్లమూడిపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు దొంతిబోయిన నాగేశ్వరరావు, ఖగ్గా భావనారాయణ, తాడిశెట్టి వీరస్వామి, పెరుగు రాంబాబు, ఏడుకొండలు, గోపి, బ్రహ్మం, రాంబాబు, కంకిపాటి రమేష్ బాబు తదితరులు కుటుంబాలతో సహా నరేంద్రకుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో గోళ్లమూడిపాడు టీడీపీ అధ్యక్షుడు వెంకటకృష్ణ, ఉప్పాల వెంకటశివ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

● మండల పరిధిలోని ములుకుదురు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు శుక్రవారం నరేంద్రకుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. బొర్రు రామారావు, బొర్రు శివయ్య ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు పోలా గిరిబాబు, అన్నం రాంబాబు, కంబం సుబ్బారావు, కంభం రామారావు, అన్న పోతురాజు, మద్దినేని మహేష్, అన్న అశోక్, కోలా భులక్ష్మీ, కాటూరి సాంబశివరావు, మువ్వ పవన్, పమిడి గిరిబాబు, కేసాని గోపి, అన్న శ్రీనివాసరావు, పి.గోవింద్, చిన్నారావూరి నాగ శ్రీ మంజునాథ్, నిమ్మకూరి బుజ్జిబాబు, నిమ్మకురి కుమారి, టి.మోహన్, కారుమూరి మాణిక్యరావు, తాడికొండ రవి, తదితరులు కుటుంబాలతో సహా టీడీపీలో చేరారు.

నేడు పొన్నూరులో విద్యుత్ కోత

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 16: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మెయిటెనెన్స్ పనుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు మండలంలో విద్యుత్ కోత అమలులో ఉండనున్నట్లు ఏఈ ఎం.వెంకట నారాయణ శుక్రవారం తెలిపారు.

ఘనంగా మానసాదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

పెదకాకాని, ఫిబ్రవరి 16:మండలంలోని ఉప్పలపాడులో మానసాదేవి అమ్మవారి ఆలయ 8వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కసుకర్రు ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలి

● నరేంద్రకుమార్‌కు రైతుల వేడుకోలు

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 16: కసుకర్రు గ్రామానికి సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించేందుకు కృషిచేయాలని గ్రామ రైతులు మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కసుకర్రు విచ్చేసిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌ను గ్రామ రైతులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామ అవసరాల దృష్ట్యా 1994లో ఎత్తిపోతల పథకాన్ని నరేంద్రకుమార్ నిర్మించారన్నారు. 2014 తర్వాత పథకానికి మరమ్మతులు చేయించి రైతుకు అందుబాటులోకి తెచ్చారన్నారు. కానీ రెండేళ్ల కాలంగా ఎత్తిపోతల పథకం మరమ్మతులకు గురై మూలనపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల వందలాది ఎకరాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదనన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు రైతులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్జీ రంగాకు భారతరత్న ఇవ్వాలి: అనిల్‌నోరియా



ఎన్జీరంగా స్మృతివనం వద్ద నివాళి అర్పిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది అనీల్ నోరియా

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 16: రైతుల సమస్యలపై పనిచేసిన ఆచార్య ఎన్జీరంగాకు భారతరత్న ఇవ్వాలని మాజీ కేంద్ర మంత్రి మహవీర్ త్యాగి మనవడు, సుప్రీంకోర్టు న్యాయవాది అనిల్ నోరియా డిమాండ్ చేశారు. నిడుబ్రోలు ఎన్జీరంగా స్వగృహం గోభూమిలో శుక్రవారం రైతు సదస్సు నిర్వహించారు. సదస్సుకు హాజరైన అనీల్ నోరియా మాట్లాడుతూ తన తాత కేంద్ర మాజీ హోంమంత్రి మహవీర్‌త్యాగి ఆచార్య ఎన్జీరంగా సన్నిహితులు అన్నారు. ఎన్జీరంగా ట్రస్ట్ ద్వారా రైతులకు అదిస్తున్న సేవల గురించి అభినందించారు. అనంతరం జమ్ములపాలెం ప్రాణధార ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సెంట్రల్ వర్క్ షాప్ సందర్శించి వ్యవసాయ యంత్ర పరికరాలతో అందిస్తున్న రైతు సేవల గురించి తెలుసుకున్నారు. ఆఫ్రికా ఖండంలోని కెన్యా గానా దేశాలకు స్వాతంత్ర్యం రావటంలో ఆచార్య ఎన్జీరంగా పరోక్షపాత్ర ఉన్నట్లు గుర్తుచేశారు. అనంతరం పట్టణంలోని ఎన్జీరంగా స్మృతివనం విగ్రహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు రామినేని కిషోర్, స్వాతంత్ర్య సమరయోధుడు జొన్నలగడ్డ రామారావు, రోటరీ అధ్యక్షుడు బందారుపల్లి శ్రీనివాసరావు, రామారావు, పాములపాటి రవీంద్రనాథ్, తోట భాను, గోగినేని రాధాకృష్ణ, డాక్టర్ రవిరాకేష్‌దేవ్, నన్నపనేని బాలకృష్ణ, అమరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నారాకోడూరులో ఎస్‌బీఐ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్



పాఠశాల నిర్వాహకులకు చెక్కు అందచేస్తున్న ఎస్‌బీఐ అధికారులు

చేబ్రోలు, ఫిబ్రవరి 16: నారాకోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ఎస్‌బీఐ సీఎస్ఆర్ ప్రోగ్రాం కంప్యూటర్ ఎడ్యుకేషన్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఏడుకొండలు తెలిపారు. రాష్ట్రంలో నుంచి 12 ప్రభుత్వ పాఠశాలలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ట్రాన్స్‌ఫరమేషన్ ఆఫ్ స్కూల్స్ డిజిటల్ ఎడ్యుకేషన్‌కు ఎంపిక కాగా గుంటూరు జిల్లా నుంచి నారాకోడూరు పాఠశాల ఎంపికైనట్లు చెప్పారు. రూ.5 లక్షలతో పాఠశాలకు అవసరమైన కంప్యూటర్ లేబరేటరీ, డిజిటల్ ఎడ్యుకేషన్‌కు అవసరమైన పరికరాలు అందచేయనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులకు ఎస్‌బీఐ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సీఎస్ఆర్ చెక్‌ను అందించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్ వినయ్ ఎం టోన్‌సి, ఉన్నతాధికారులు సుబ్రహ్మణ్యం, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్యం: డీపీటీవో

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 16: ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్యం అని ఆ సంస్థ డీపీటీవో రవికాంత్ అన్నారు. శుక్రవారం పొన్నూరు ఆర్టీసీ డిపోను డీపీటీవో సందర్శించారు. సిబ్బందితో సమావేశమై ప్రతిభ కనపరిచిన కండకర్లకు నగదు బహుమతులు, గ్యారేజీ సిబ్బందికి రక్షణ కవచాలు అందించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ పి.అజిత కుమారి సిబ్బంది పాల్గొన్నారు.